క్లుప్తంగా

సడక్ బంద్‌ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

కొమురవెల్లి(సిద్దిపేట): చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈనెల 29న నిర్వహించే సడక్ బంద్‌ను విజయవంతం చేయాలని జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మద్రిముచ్చాలలోని హైవేపై మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు నిర్వహించే సడక్ బంద్‌కు ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, జేఏసీ నాయకులు అందె అశోక్, రాములు చారి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, బాలమోహన్, భాస్కర్, కనుకరాజు, శ్రీనివాస్, సత్తయ్యగౌడ్, కృపాకర్, శ్రావణాచారి పాల్గొన్నారు.

సృజనాత్మకతకు దోహదం



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత తదితరులు

హుస్నాబాద్: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వేస్ట్ టు వండర్ కాంపిటేషన్ పోస్టర్‌ను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణంలో ఉత్పత్తి అయ్యే చెత్త నుంచి వస్తువులు తయారు చేయడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు. సృజనాత్మకతను వెలికితీయడానికి ఇదొక సువర్ణ అవకాశమన్నారు. నేటి నుంచి ఈనెల 30 వరకు పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సహకరించండి



మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందిస్తున్న రాజలింగం

చేర్యాల(సిద్దిపేట): చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా చేయాలని కోరుతూ మంత్రి హరీశ్‌రావుకు మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాల ఏర్పాటు సమయంలో జనగాం నియోజకవర్గం నుంచి సిద్దిపేట జిల్లాలో కలిసిన నాలుగు మండలాల ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

కొనసాగుతున్న దీక్షలు

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. 11వ రోజు బీఎస్పీ జనగామ జిల్లా అధ్యక్షుడు సిద్దయ్య ఆధ్వర్యంలో పలువురు బీఎస్పీ నాయకులు దీక్షలో కూర్చున్నారు. జేఏసీ చైర్మన్ రామగళ్ల పరమేశ్వర్, కో చైర్మన్ ఆగంరెడ్డి దీక్షలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెవెన్యూ డివిజన్ ఉద్యమంలో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. దీక్షల్లో బీఎస్పీ దూల్మిట్ట మండల అధ్యక్షుడు గుండె ఉదయ్ కుమార్, చేర్యాల మండల కార్యదర్శి మెరుగు రమేష్, చేర్యాల పట్టణ అధ్యక్షుడు శ్రావణ్ పాల్గొన్నారు.

చీటర్ సినిమాలో సిద్దిపేట వాసి



రవితేజ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): చీటర్ సినిమాలో సిద్దిపేట పట్టణానికి చెందిన రవితేజ సీఐగా నటించారు. ఈసినిమా సిద్దిపేట పట్టణంతో పాటు సిద్దిపేట పరిసర ప్రాంతాల్లో నిర్మించారు. ఈచిత్రం శుక్రవారం విడుదల కానుంది. పట్టణంలోని వెంకటేశ్వర కళా మందిర్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు గురువారం రవితేజ తెలిపారు.



బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలోకి వెళ్లేందుకు యువకుడి పాట్లు



మురికి కాలువ ద్వారా చేరుతున్న నీరు

మురుగు.. పరుగు

హుస్నాబాద్: పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం మురికి నీటితో నిండిపోయింది. కార్యాలయానికి వెళ్లడానికి సిబ్బంది, ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మరో వైపు కార్యాలయం పక్కనే ఉన్న కూరగాయల మార్కెట్ యార్డు, బైపాస్ రోడ్డు మురికి కాలువ ఆఫీస్‌లోకి ప్రవహించడంతో దుర్గంధం నెలకొంది. కార్యాలయానికి వెళ్లాలంటే సిబ్బంది, వినియోగదారులు సర్కస్ ఫీట్లు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాదాపు నెల రోజులుగా ఇదే పరిస్థితి ఉందని, మున్సిపల్ సిబ్బందికి చెప్పినా సమస్య తీరలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కార్యాలయ సిబ్బంది కోరుతున్నారు.



రోగులతో కిటకిటలాడుతున్న హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి

వైద్యం.. దైన్యం

హుస్నాబాద్: ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు సమయపాలన పాటించడం లేదు. ఆస్పత్రికి రోజు 200 మందికి పైగా ఔట్ పేషెంట్లు వస్తుండగా.. అందుకు తగ్గట్లుగా వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. దీంతో గంటల కొద్ది నిరీక్షించాల్సి వస్తోంది. సరిపడా డాక్టర్లతో పాటు ఆస్పత్రిలో బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మల్లేశ్ డిమాండ్ చేశారు.

పోషకాహారంతో ఆరోగ్యం పదిలం

మద్దూరు(హుస్నాబాద్): మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో చిరుధాన్యాలు, పోషకాహారంపై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీఓ శారద మాట్లాడుతూ.. పోషకాహారంపై గ్రామాల్లో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత అన్నారు. గురువారం మండలంలోని లింగారెడ్డిపల్లి, కొత్తపేట గ్రామాల్లో పోషకాహార ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిరు ధాన్యాలను ప్రతి రోజు తీసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కనకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రిమ్మనగూడలో..

గజ్వేల్: మండలంలోని రిమ్మనగూడ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషకాహార సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌజన్య, అంగన్‌వాడీ టీచర్లు రజిని, మణెమ్మ, మాజీ జెడ్పీటీసీ బొల్లారం ఎల్లయ్య, గ్రామ నాయకులు కిష్టయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం గోపికళ పాల్గొన్నారు.



గజ్వేల్: రిమ్మనగూడలో పోషకాహార సంబరాలు

నంగునూరు(సిద్దిపేట): గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుదని ఏసీడీపీఓ రమా అన్నారు. పాలమాకుల అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.

'మా సమస్యలు పరిష్కరించండి'

దుబ్బాకటౌన్: ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపడుతున్న సమ్మె 11వ రోజుకు చేరుకుంది. గురువారం దుబ్బాక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈసందర్భంగా యూనియన్ జిల్లా కోశాధికారి పద్మ మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించకుండా మొండివైఖరి అవలంభించడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాగరాణి, విజయ, పద్మ, సుమతి, బాబాయ్, లక్ష్మి, రమ, మంజుల పాల్గొన్నారు.



మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

చేర్యాల(సిద్దిపేట)/కొండపాక(గజ్వేల్): సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని ఎంపీపీ కరుణాకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నవీన్‌రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ బుచ్చిరెడ్డి, వీరన్నపేట సర్పంచ్ కొండపాక భిక్షపతి, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ రాజు, టీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు రాజశేఖర్, ఆయా గ్రామాల యూత్ అధ్యక్షులు మహేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు. అలాగే కొండపాక మండల పరిధిలోని బందారం గ్రామానికి చెందిన పలువురికి ఎంపీపీ ర్యాగల్ల సుగుణ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

సెల్ఫీ విత్ గణేశ్



సిద్దిపేట పట్టణంలోని అంజనా అపార్ట్‌మెంట్‌లో..



కోహెడ మండలం నారాయణపూర్‌లో..



సిద్దిపేట: మైత్రివనం కాలనీలో..



నంగునూర్ మండలం సిద్ధన్నపేటలో..

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

గజ్వేల్‌రూరల్: బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలు మరువలేనివని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం గజ్వేల్ పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్, పద్మశాలి సంఘం నాయకులు రాజారాం, మురళి, రాంచంద్రం, పోశెట్టి, సత్యనారాయణ, యూత్ నాయకులు ప్రేమ్, మల్లేశం పాల్గొన్నారు.



గజ్వేల్: కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఉద్యాన విశ్వవిద్యాలయంలో..

ములుగు(గజ్వేల్): కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో విద్యాలయ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ నీరజ ప్రభాకర్, అధికారులు బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు కిరణ్‌కుమార్, రాజశేఖర్, నటరాజన్ శ్రీనివాసన్, నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో..

దుబ్బాక: తెలంగాణ కోసం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ గర్వించే గొప్ప నేత అని పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాజుల తిరుపతి అన్నారు. గురువారం దుబ్బాకలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాజు, నరేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళా

సిద్దిపేటఎడ్యుకేషన్: విద్యార్థుల భవిష్యత్‌కు జాబ్‌మేళాలు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు దోహదపడుతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపాల్ ప్రసాద్ అన్నారు. టీఎస్‌కేసీ, డీఈఈటీల ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. మేళాకు 28 కంపెనీలు, 900 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్, టీఎస్‌కేసీ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీఈఈటీ జనరల్ మేనేజర్ అనిల్ మాట్లాడారు. కార్యక్రమంలో హుస్సేన్, మధుసూదన్, గోపాల సుదర్శనం, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఈనెల 28 నుంచి అక్టోబర్ 1 వరకు బీహార్‌లో నిర్వహించనున్న ఏఐఎస్‌ఎఫ్ 30వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఏఐఎస్‌ఎఫ్ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంగెం మధు, బానోత్ నవీన్, రాజేందర్, రాము, రమేష్, రాకేశ్ పాల్గొన్నారు.

స్పాట్ అడ్మిషన్లు

సిద్దిపేటఅర్బన్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని గురుకుల సొసైటీ మెదక్ ఈస్ట్ రీజియన్ కోఆర్డినేటర్ నిర్మల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ కంప్యూటర్స్, బీజెడ్‌సీ, బీఏ, బీకాం కంప్యూటర్స్ కోర్సుల్లో ఖాళీలు ఉన్నాయని, ఆసక్తి ఉన్న విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 79956 60882, 93479 80096 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

'మధ్యంతర భృతి ప్రకటించండి'

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జూలై నుంచి అమలు కావాల్సిన నూతన వేతన సవరణ సంఘాన్ని వెంటనే ప్రకటించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. లింగారెడ్డిపల్లి, ఇమామ్‌బాద్, కేసీఆర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాటన్ మార్కెట్ పనుల పరిశీలన

గజ్వేల్‌రూరల్: పట్టణంలో నిర్మిస్తున్న కాటన్ మార్కెట్ పనులను గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వారి అవసరాలకనుగుణంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని, పట్టణంలోని రింగురోడ్డు పక్కన నూతనంగా నిర్మిస్తున్న మార్కెట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కువ విస్తీర్ణంలో పత్తిని సాగుచేస్తున్న రెండవ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, పత్తికి మంచి మార్కెట్ రావడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ జాన్‌వెస్లీ, నాయకులు రమేష్‌గౌడ్, రాజు తదితరులు ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్

వరిలో సస్యరక్షణ తప్పనిసరి



మిరుదొడ్డి: వరిని పరిశీలిస్తున్న ఏఓ మల్లేశం, రైతులు

మిరుదొడ్డి(దుబ్బాక)/చిన్నకోడూరు(సిద్దిపేట)/కొండపాక(గజ్వేల్): వరిలో సస్యరక్షణ చేపట్టి అధిక దిగుబడులను సాధించాలని ఏఓ మల్లేశం తెలిపారు. మండల పరిధిలోని చెప్యాలలో గురువారం పలువురి రైతులు సాగు చేసిన వరి పంటను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెప్యాలలో రైతులు సాగు చేస్తున్న వరికి మోగి పురుగు గుర్తించామని తెలిపారు. దీని నివారణకు అధికారులు సూచించిన పురుగు మందులు పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ రేణుక, రైతులు తిరుమల్ రెడ్డి, జెన్నారెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే చిన్నకోడూరుతో పాటు పలు గ్రామాల్లో ఏఓ జయంత్ వరి పంటలను పరిశీలించారు. కాండం తొలుచు పురుగు ఆశించడం వల్ల వరికి కలిగే నష్టం ,నివారణ చర్యల గురించి వివరించారు. అలాగే కొండపాక మండల పరిధిలోని ఖమ్మంపల్లి శివారులో వరి పంటలను గురువారం మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని పరిశీలించారు

కుట్టు శిక్షణతో ఉపాధి

మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

సిద్దిపేటజోన్: ఉచిత కుట్టు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రాజనర్స్ సూచించారు. గురువారం 31 వార్డులో మున్సిపల్ కమిషనర్ సంపత్, వైస్ చైర్మన్ కనకరాజుతో కలిసి కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల్లో 18 నుంచి 40 ఏండ్లు ఉన్న మహిళలకు మంత్రి హరీశ్‌రావు ప్రత్యేకంగా కుట్టు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే పట్టణంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలు, యువతులు రుతుప్రేమలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

రేవంత్‌కు పురస్కారం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణానికి చెందిన పదో తరగతి విద్యార్థి యాడవరం రేవంత్‌గౌడ్‌కు తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్- 2022 అక్షరయాన్ పురస్కారం వరించింది. బాల రచయితల విభాగంలో వివిధ ప్రక్రియల్లో రచనలు చేస్తున్న రేవంత్‌గౌడ్ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈనెల 23న హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగే కార్యక్రమంలో పురస్కారం అందుకోనున్నారు. బాల సాహిత్య రచయితలు తదితరులు రేవంత్‌ను అభినందించారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఆర్థిక సాయం**



జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త రాగుల సాయికుమార్ ఇటీవల మృతి చెందాడు. గురువారం సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు రాచర్ల నరేష్‌గుప్త బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 20 వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే సాయికుమార్ స్నేహితులు రూ. 28 వేలు అందించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ప్రశాంత్, రాజు, కరుణాకర్ పాల్గొన్నారు.

◆ **ముగ్గుల పోటీలు**

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామ మహిళలకు పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేసి సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ, ఎంపీటీసీ దుర్గారెడ్డి, నాయకులు చంద్రమౌళిగౌడ్, రవి, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, మహిళలు పాల్గొన్నారు.

◆ **రక్తదాన శిబిరం**

వర్గల్: సామాజిక సేవే రోటరీ క్లబ్ ధ్యేయమని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు బాబుగౌడ్ అన్నారు. గురువారం మండలంలోని తున్కిఖాల్సాలో క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు చంటి, కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ పురుషోత్తం, జగదీశ్వర్, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ **నాగమ్మ గుడికి రూ. 25 లక్షలు మంజూరు**

సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట అర్బన్ మండలం నాంచారుపల్లి గ్రామ శివారులోని నాగమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు రూ. 25 లక్షలు మంజూరు చేసినట్లు సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం నిర్మాణంలో ఉన్న నాగదేవత ఆలయాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో నాంచారుపల్లి సర్పంచ్ కొన్నె కల్పన నర్సింలు, ఎంపీటీసీ బోనాల రంగం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురు భిక్షపతి, మాజీ సర్పంచ్ దోమకొండ శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆరోగ్యశ్రీ నమోదు శిబిరం**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని 20వ వార్డులో బీఆర్‌ఎస్ వార్డు ప్రెసిడెంట్ మహ్మద్ చాంద్ ఆధ్వర్యంలో గురువారం ఆరోగ్యశ్రీ కార్డు ఈ-కేవైసీ ఉచిత నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

◆ **ఎమ్మెల్యే కృషితోనే నిధులు**

దుబ్బాకరూరల్: ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషితోనే గ్రామాలకు నిధులు మంజూరయ్యాయని అక్బర్‌పేట- భూంపల్లి బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు అరిగె కృష్ణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. కొందరు బీఆర్‌ఎస్ నాయకులు మేమే తెచ్చామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ భాను, నాయకులు ఆంజనేయులు, నారాగౌడ్, అంజాగౌడ్, చంద్రయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

◆ **సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లిలో ఈజీఎస్ నిధుల నుంచి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మంజూరు చేయించిన రూ. 10 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ ప్రారంభించారు.

◆ **తాటి మొక్కల పంపిణీ**

బెజ్జంకి(సిద్దిపేట): రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ మండలంలోని గుండారం గౌడ కులస్తులకు సొంత ఖర్చుతో అందజేసిన తాటి మొక్కలను గురువారం సర్పంచ్ చెట్టి లావణ్య అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేష్, శ్రీనివాస్‌గౌడ్, మహేష్, రమేష్, లక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

◆ **అధిక సాంద్రత పత్తి సాగుపై అవగాహన**

చేర్యాల(సిద్దిపేట): మండలంలోని చిట్యాల రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం మెదక్ శాస్త్రవేత్త రవి అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై చీడపీడల పరిష్కారం, సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అగ్రానమీ శాస్త్రవేత్త ప్రతాప్‌రెడ్డి ఎరువుల యాజమాన్యం, మొక్క ఎదుగుదలపై గురించి వివరించారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త విజయ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పల్లవి, ఏడీఏ రాధిక పాల్గొన్నారు.

◆ **ప్లాస్టిక్‌ను నిర్మూలించాలి**

నంగునూరు(సిద్దిపేట): ప్లాస్టిక్‌తో కేన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని సర్పంచ్ దశమంతరెడ్డి అన్నారు. గురువారం ఆయన ఖాత గ్రామంలో ఉపాధి కూలీలకు జ్యూట్ బ్యాగ్‌లు, స్టీలు డబ్బాలు, వాటర్ బాటిళ్ల పంపిణీ చేశారు.